# Visit of Prime Minister of Mauritius to India

April 16, 2022

# మారిషస్ ప్రధాన మంత్రి భారత పర్యటన

ఏప్రిల్ 16, 2022

1. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు, మారిషస్ ప్రధాన మంత్రి గౌరవనీయ శ్రీ ప్రవింద్ కుమార్ జగన్నాథ్ తన సతీమణి శ్రీమతి కోబితా జగన్నాథ్ మరియు ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంతో కలిసి 2022 ఏప్రిల్ 17-24 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్నారు.

2. సందర్శిస్తున్న ప్రముఖులు ఏప్రిల్ 19న జామ్‌నగర్‌లో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ)-సాంప్రదాయ ఔషధాలకు సంబంధించిన ప్రపంచ కేంద్రం శంఖుస్థాపన వేడుకలో, అలాగే ఏప్రిల్ 20న ప్రపంచ ఆయుష్ పెట్టుబడులు మరియు ఇన్నోవేషన్ సదస్సులో భారత ప్రధానితో కలిసి పాల్గొంటారు.

3. మారిషస్ ప్రధాన మంత్రి తన పర్యటన సందర్భంగా గుజరాత్ మరియు న్యూఢిల్లీలో అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు వారణాసిలో కూడా పర్యటిస్తారు.

4. భారత్ మరియు మారిషస్ ఉమ్మడి చరిత్ర, సంస్కృతి మరియు వారసత్వంతో ముడిపడిన ప్రత్యేకమైన సన్నిహిత సంబంధాలను కలిగి ఉన్నాయి. ఇరు దేశాల మధ్య నెలకొన్న శక్తివంతమైన ద్వైపాక్షిక సంబంధాలను రాబోయే పర్యటన మరింత బలోపేతం చేయనుంది.

**న్యూఢిల్లీ**
**ఏప్రిల్ 16, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.